ఉష్ణోగ్రత: గరిష్ఠం 39.9 కనిష్ఠం 21.1



వాకింగ్ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నాట్యమయూరి!



వికారాబాద్ పట్టణంలో సాయంత్రం వేళ ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆ సమయంలో పట్టణ సమీపంలోని తిరుమలగిరి గుట్టపై పెద్ద సంఖ్యలో నెమళ్లు ఒకదగ్గరకు చేరి నాట్యం చేస్తూ కన్పించాయి. ఓ నెమలి నాట్యం చేస్తున్న చిత్రాన్ని 'ఆంధ్రజ్యోతి' కెమెరా క్లిక్‌మనిపించింది.

-వికారాబాద్, ఏప్రిల్20 (ఆంధ్రజ్యోతి)

పచ్చని తివాచీ!



ఎత్తయిన కొండలు.. వాటి కింద తాటి వనాలు.. చుట్టూ పచ్చని పొలాలు ఈ చిత్రం చూపరులను ఆకట్టుకుంటోంది. లేత, ముదురు రంగులో వరి పైరు భూమిపైన అందమైన తివాచీ పరిచినట్లు కనిపిస్తోంది. ఈ అపురూప దృశ్యం బషీరాబాద్ మండలం మైల్వార్ శివారులో కనిపించింది. అక్కలమ్మ, ఎల్లమ్మ చెరువు కట్టలపై నుంచి ఎటువైపు చూసినా కనుచూపు మేర వరిపైరు ఆహ్లాదాన్ని పంచుతూ కనువిందు చేస్తోంది.

-బషీరాబాద్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి)

జాఫర్‌పల్లిలో అర్బన్ పార్కు

» రూ.4 కోట్ల వ్యయంతో ఏర్పాటు

పరిగి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి):పరిగి - షాద్‌నగర్ రహదారిపై ఉన్న జాఫర్‌పల్లి ఫారెస్ట్ ప్రాంతంలో రూ.4 కోట్ల వ్యయంతో అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే, పలువురితో కలిసి వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 120 ఎకరాల్లో ఈ పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీనికి చుట్టూ మూడున్నర కిలోమీటర్ల దూరం ప్రహరీ ఉంటుందన్నారు. ఈ పార్కులో వాకింగ్ ట్రాక్‌తో పాటు, ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్, హన్మంత్‌ముదిరాజ్, కృష్ణ, చిన్ననర్సింహులు, పాలాది శ్రీనివాస్, వాకర్స్ సంఘం నాయకులు కుమార్‌గౌడ్, కావలి లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

ఇద్దరు కమిషనర్లకు పదోన్నతి

తాండూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఇద్దరు మున్సిపల్ కమిషనర్లకు పదోన్నతి లభించింది. వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ హైమాద్, కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బాలరామ్ నాయక్ గ్రేడ్-3 నుంచి గ్రేడ్-2కు ప్రమోషన్ పొందారు. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులను జారీ చేశారు. త్వరలోనే ఈ ఇద్దరు కమిషనర్లు గ్రేడ్-2 మున్సిపాలిటీలకు పదోన్నతిపై బదిలీపై వెళ్లనున్నారు.


ముగ్గురు ఎస్‌ఐలు బదిలీ

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లోని ముగ్గురు ఎస్‌ఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు శనివారం అర్ధరాత్రి తర్వాత ఉత్తర్వులు జారీ చేశారు. క్రైం విభాగంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్, నర్సింహ, ఇంద్రసేనారెడ్డిలను బదిలీ చేశారు. శ్రీకాంత్ వనస్థలీపురం ట్రాఫిక్ పీఎస్‌కు, నర్సింహ హయత్‌నగర్ పీఎస్‌కు, ఇంద్రసేనారెడ్డిని జవహర్‌నగర్ ట్రాఫిక్ పీఎస్‌కు బదిలీపై వెళ్లారు. అలాగే, సీసీఎస్ మల్కాజ్‌గిరి నుంచి సాయికుమార్ ఘట్‌కేసర్ పీఎస్‌కు బదిలీపై వచ్చారు.

పార్కు స్థలానికి ఎసరు 6

తాండూరులో ఇష్టారాజ్యం

పట్టించుకోని అధికారులు





రైతన్నకు విశిష్ట గుర్తింపు!

వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం వినూత్న ప్రాజెక్టు చేపట్టింది. ప్రతీ రైతుకు ఉన్న భూములకు సంబంధించిన సమాచారాన్ని ఈ- ఫార్మర్ రిజిస్ట్రీలో పొందుపరచనున్నారు. ఇందులో భాగంగా ప్రతీ పౌరుడికి ఆధార్ గుర్తింపు సంఖ్య కేటాయించినట్లుగానే రైతుకు కూడా విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించాలని నిర్ణయించింది ప్రభుత్వం. రెవెన్యూ శాఖ వద్ద నమోదైన భూయాజమాన్య వివరాల ఆధారంగా ఫార్మర్ ఐడీ కేటాయించనున్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో ప్రతీ రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించనున్నారు.

ఆధార్ తరహాలో ప్రత్యేక ఫార్మర్ ఐడీ

- ఈ-ఫార్మర్ రిజిస్ట్రీలో వివరాలు నమోదు
- 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయింపు
- ప్రతీ రైతుకు యూనిక్ ఐడీ జారీ చేయనున్న కేంద్రం
- పాస్‌బుక్, ఆధార్, ఫోన్ నంబర్ తప్పనిసరి
- రైతు, వ్యవసాయ పథకాల అమలుకు వర్తింపు

వికారాబాద్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం కేటాయించే విశిష్ట సంఖ్య ద్వారా ఒక రైతుకు ఎంత భూమి ఉందనే విషయం తెలియనుంది. ఈ -ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ పూర్తయితే సాగుదారుల లెక్క పక్కాగా తేలనుంది. సీసీఎల్‌ఏ ద్వారా సేకరించిన భూ పట్టా పాస్ పుస్తకాల వివరాలను రైతు ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీని కేటాయిస్తారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాల ప్రయోజనాలు నేరుగా రైతులకు చేరాలనే లక్ష్యంతో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీని ద్వారా పంటల సాగు, సూచనలు, సబ్సిడీ, ఇతర ప్రయోజనాల సమాచారం కూడా రైతులకు తెలియనుంది. రాబోయే రోజుల్లో ప్రభుత్వం రైతులకు, వ్యవసాయ రంగానికి అందించే పథకాలకు కూడా ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు చెబుతున్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం లబ్ధిదారులకు తదుపరి విడత సాయం జమ చేసేందుకు ఈ-ఫార్మర్ రిజిస్ట్రీని ప్రామాణికంగా

మిగతా 8వ పేజీలో...

అంబేడ్కర్ యువతకు స్ఫూర్తి

» శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

మోమిన్‌పేట్/మర్పల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం మోమిన్‌పేట్ మండలంలోని సయ్యద్ అలీపూర్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చారని కొనియాడారు. సమాజంలో హుందాగా జీవిస్తున్నామంటే ఆయన రాజ్యాంగంలో మహిళలు, పురుషులకు సమాన హక్కులు కల్పించడమేనన్నారు. కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, సుభాష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మర్పల్లి మండలంలోని పంచలింగాలలోనూ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, నాయకులు రాములుయాదవ్, సురేశ్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గురునాథ్‌రెడ్డి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

» పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

కొడంగల్/కొడంగల్ రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొడంగల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అలాగే కొడంగల్ మండలంలోని పెద్దనందిగామలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్తా, ఎస్.ప్రశాంత్, ఎండీ.యూసుఫ్, వినోద్‌కుమార్, శంకర్‌నాయక్, సంజీవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలంలో కూరగాయల విక్రయాలు (ఫైల్)

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

కూరగాయలు విక్రయిస్తున్న రైతులు

- వికారాబాద్ మార్కెట్‌లో కనీస వసతులు కరువు
- చిన్న వర్షానికే చెరువును తలపిస్తున్న మార్కెట్
- నిలిచిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు
- బిల్లులు రాలేదని ముఖం చాటేసిన కాంట్రాక్టర్
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



నాసిరకంగా పనులు చేయడంతో బేస్‌మెంట్‌లో పగుళ్లు

వికారాబాద్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన కూరగాయలను అమ్ముకునేందుకు మార్కెట్‌కు వచ్చిన రైతుల గోస వర్ణనాతీతం. ఆదివారం వస్తే చాలు పరిస్థితి మరీ దారుణంగా మారుతోంది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజారులో సరైన వసతులు లేక కూరగాయలు, ఆకుకూరలు విక్రయించేందుకు వచ్చే రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షానికి తడుస్తూ... ఎండకు ఎండుతూ కాయగూరలను విక్రయిస్తున్నారు. చిన్న వర్షం వస్తే రైతు బజారు చెరువును తలపిస్తుంది. అయినా పట్టించుకునే

మిగతా 8వ పేజీలో...



మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

మనువాదుల పాలనలో పెరిగిన దాడులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మనువాదుల పాలనలో మహిళలపై దౌర్జన్యాలు, దాడులు రెట్టింపయ్యాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఆరోపించారు. పూలే, అంబేడ్కర్ యాదిలో ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా పరిరక్షణ యాత్ర ఆదివారం ఘట్‌కేసర్‌కు చేరుకుంది. ఈసందర్భంగా పోచారం మున్సిపాలిటీ ఆర్జీకే కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 11 ఏళ్ల మనువాదుల పాలనలో మహిళలపై గ్యాంగ్ రేప్‌లు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగిస్తే ప్రధాని కనీసం స్పందించక పోవడం విచారకరమన్నారు. హత్రాసులో దళిత యువతిని గ్యాంగ్‌రేప్ చేసి చావుకు కారణమైన ఆ హంతుకుడి కుటుంబంలోనే ఒకరికి ఆ పార్టీ టికెట్ కేటాయించిందన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు పరిరక్షణ యాత్రకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో జ్యోతి, ఆశాలత, అరుణజ్యోతి, సృజన, వినోద, సబిత, అరుణ, నాగమణి, అలివేలు, మంజుల, జానకి, శోభ, యాదయ్య, కృపాసాగర్, రాంచందర్, తదిరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం

భక్తులతో కిక్కిరిసిన తాండూరు పురవీధులు

- మార్మోగిన జై భద్రేశ్వర నామస్మరణ
- రాష్ట్రంలోనే ఎత్తయిన రథం ఊరేగింపు
- ఉట్టిపడిన కన్నడిగుల సంస్కృతి
- తండోపతండాలుగా భక్తులు

తాండూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): తాండూరులోని భావిగి భద్రేశ్వరస్వామి రథోత్సవం వైభవోపేతంగా జరిగింది. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా 55 అడుగుల ఎత్తైన ఈ రథాన్ని తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఎటూ చూసినా జనంతో పురవీధులన్నీ కిటకిటలాడాయి. శనివారం అర్ధరాత్రి ప్రారంభమైన రథోత్సవం మంత్రోచ్చరణలు, పూర్ణాకుంభం, మమా హారతిల మధ్య ఆదివారం తెల్లవారుజాము వరకు సాగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు పటేల్ కిరణ్ కుమార్, ఈవో శేఖర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బైండ్ల విజయ్‌కుమార్ మహా హారతి కార్యక్రమంలో పాల్గొని రథాన్ని లాగారు.



వేడుకల్లో చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, తదితరులు

జై భద్రేశ్వర... జై జై భద్రేశ్వర..

జై భద్రేశ్వర.. జై జై భద్రేశ్వర.. అంటూ నినాదిస్తూ పూల వర్షంలో భక్తులు భక్తి పారవశ్యంతో పురవీధుల గుండా రథాన్ని లాగారు. తెలంగాణ, కర్ణాటక నుంచి ఈ ఉత్సవాన్ని తిలకించేదుకు భక్తులు పోటెత్తారు. భద్రేశ్వర్ చౌక్ నుంచి బసవన్న కట్ట వరకు అక్కడి నుంచి మళ్లీ భద్రేశ్వర్ కూడలి యథా స్థానానికి రథం చేరుకుంది. కలశంపైకి భక్తులు తమ కోరికలు తీరాలంటూ అరటి పండ్లను విసిరారు. కలశానికి అరటి పండ్లు తాకితే కోరిక నెరవేరుతుందని భక్తుల విశ్వాసం. డాక్టర్ ఇందూరు మహంతయ్య స్వామి, ఉపన్యాసకులు సిద్ధి లింగయ స్వాములు భద్రేశ్వరుడి విశిష్టతను తెలుపుతూ చేసిన వ్యాఖ్యానం అందరినీ ఆకట్టుకుంది. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పర్యవేక్షణలో, సీఐలు సంతోశ్ కుమార్, నగేశ్‌లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే నిత్యన్నదాన కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేఎస్ రత్నం, రమేశ్ కుమార్, తాండూరు ఏంఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, సీపీఐ నాయకులు విజయలక్ష్మి పండిత్, జనార్ధన్ రెడ్డి వీరశైవ సమాజ, వీరశైవ యువదళ్, వీరశైవ అక్కా మహాదేవి మహిళ కమిటీ సభ్యులు, అశేష భక్తజనం తదితరులు పాల్గొన్నారు.



భద్రేశ్వర స్వామి రథాన్ని లాగుతున్న అశేషజనం

పార్కు స్థలానికి ఎసరు!

నిద్రమత్తులో టౌన్‌ప్లానింగ్ విభాగం.. ప్రత్యేకాధికారుల పాలనలో పట్టింపు కరువు


అక్రమార్కులు చదును చేసిన పార్కు స్థలం

తాండూరు, ఏప్రిల్20 (ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల విలువైన స్థలాలు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తాండూరు మున్సిపాలిటీలో పలు పార్కు స్థలాలు కబ్జాకు గురై కోర్టులో కేసులు కొనసాగుతున్నాయి. అయినా స్థలాల పరిరక్షణలో మున్సిపాలిటీలు అధికారుల పట్టింపు లేక పోవడంతో కబ్జాల పరంపర కొనసాగుతోంది. తాజాగా చించోళి రోడ్డు మార్గంలోని బాలాజీ నగర్‌లోని పార్కు స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఏకంగా మున్సిపల్ పార్కు స్థలంలో జేసీబీతో ముళ్ల పొదలను తొలగించి కబ్జా చేసే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న బాలాజీనగర్ కాలనీవాసులు కబ్జాను అడ్డుకున్నారు. ఈస్థలం విలువ దాదాపు రూ.అరకోటి ఉంటుందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఈ స్థలం ప్రైవేటు వ్యక్తులు ఇంకా డబ్బాను వేసి అలాగే వదిలేశారు. ఈడబ్బాను మున్సిపల్ అధికారులు తొలగించలేదు. దీంతో మున్సిపల్ అధికారులు పరోక్షంగా ఈ కబ్జాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరిగినా ఈ పార్కు పరిరక్షణకు తాత్కాలికంగా అయినా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోకుండా మిన్నకున్నారంటే రాజకీయ ఒత్తిళ్లే కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకాధికారుల పాలనలోనూ మున్సిపాలిటీ స్థలాలు కబ్జాకు గురవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని బాలాజీ నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

తాండూరు నుంచి అంతర్రాష్ట్ర సర్వీసులు

● రవాణా శాఖ మంత్రితో మాట్లాడిన ఎమ్మెల్యే

తాండూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): తాండూరు ఆర్టీసీ డిపో నుంచి అంతర్రాష్ట్ర సర్వీసులను నడిపించేందుకు కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన తాండూరు ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ సురేష్ కుమార్ అంతర్రాష్ట్ర సర్వీసులు తాండూరు నుంచి నడిపించేందుకు ఉన్నతాధికారులతో చర్చించాలని, ఇక్కడినుంచి బీదర్, యాద్గిర్ సర్వీసుల కోసం డిమాండ్ ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేలా చూడాలని మంత్రిని కోరగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వసుజాత, పట్టణ అధ్యక్షుడు హబీబ్‌లాల తదితరులు ఉన్నారు.


మంత్రితో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

మూగజీవాలకు నీటి సదుపాయం

● శ్రీరాములవారి ప్రాజెక్టు నుంచి నీటి విడుదల


ప్రాజెక్టు నుంచి కాల్వలోకి వస్తున్న నీరు

తాండూరురూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే చొరవతో మూగజీవాలకు నీటి సదుపాయం ఏర్పడింది. మండలంలోని జినుగుర్తి గ్రామ శివారులోని శ్రీరాములవారి ప్రాజెక్టులో ఉన్న నీటిని వదిలితే మూగజీవాల దాహం తీరుతుందని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఇటీవల అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన విషయం తెలిసిందే. దీంతో ఇరిగేషన్‌శాఖ అధికారులు వెంటనే ఆదిశగా చర్యలు చేపట్టారు. ఆదివారం ఇరిగేషన్ ప్రతినిధి పాషా ప్రాజెక్టు వద్దకు వెళ్లి నీటిని విడుదల చేశారు. జినుగుర్తి గ్రామంతో పాటు కొత్లాపూర్, సంగెంకలాన్, మల్కాపూర్, ఉద్దండాపూర్ తదితర గ్రామాల్లో మూగజీవాలకు దప్పిక తీరనుంది. కాల్వలు కొంత మేరకు పూడుకుపోయినప్పటికీ నీరు సంగెంకలాన్ గ్రామ శివారులోని రాళ్లఘనాపురం చెక్ డ్యాంలోకి చేరనుంది.

కనులపండువగా విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహ ప్రతిష్ఠలో హరీశ్‌రావు, మల్లారెడ్డి, తదితరులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): పోచారంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ, రేణుకఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. స్థానిక బీఆర్ఎస్ నేత బద్దం జగన్‌మోహన్‌రెడ్డి సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మించాడు. నిర్మాణం పూర్తి కావడంతో మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రిహరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయాన్ని నిర్మించిన జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బోయపల్లి కొండల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జక్క వెంకట్‌రెడ్డి, మంద సంజీవరెడ్డి, రెడ్డియా నాయక్, శ్రీనివాస్, రమేష్, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కాగా, అమ్మవార్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి తదితరులు దర్శించుకున్నారు.

యాస, భాషలను మరవొద్దు

- తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి


తనబ్బి పుస్తకాన్ని అవిష్కరిస్తున్న ప్రముఖులు

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి):మన తెలంగాణ యాస, భాషలను భవిష్యత్ తరాలకు అందించాలని, వాటిని ఎప్పటికీ మరువద్దని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి తెలిపారు. అంకుశాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ (మహేంద్ర హిల్స్) గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు శ్రీభాష్యం అనురాధ రచించిన 'తనబ్బి' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి పాత పదాలను జోడించి తనబ్బి పుస్తకాన్ని రచించిన అనురాధను కొనియాడారు. కార్యక్రమంలో సహస్రకవి సమూహం అధ్యక్షుడు మేక రవీంద్ర, మహిళా భారతి అధ్యక్షురాలు దాసోజు పద్మావతి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత, తెలుగు అధ్యాపకురాలు అసిరెడ్డి లక్ష్మి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలి: బక్కని


రామలింగేశ్వరుడికి అభిషేకం చేస్తున్న బక్కని నర్సింహులు, టీడీపీ నాయకులు

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉంటూ ప్రజాసేవలో కొనసాగాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు ఆకాంక్షించారు. చంద్రబాబు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారంఫరూఖ్‌నగర్ మండలంలోని రామేశ్వరం పుణ్యక్షేత్రంలో గల రామలింగేశ్వరుడికి అభిషేకం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలు, అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమపథకాలు మరువలేనివన్నారు. నాయకులు లింగారం కుమార్‌గౌడ్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, గంధం ఆనంద్, ఆన్మారి వెంకటయ్య, బూర్గుల వెంకటయ్య, యాదయ్య, బాబునాయక్, శ్రీనివాస్, ఆనంతం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్



కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నరోత్తంరెడ్డి

మొయినాబాద్ రూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేయాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మొయినాబాద్ మండలం పెద్దమంగళారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కోట్ల నరోత్తంరెడ్డి ఆదివారం నగరంలోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చి అధికారంలోకి వచ్చేలా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించినట్లు నరోత్తంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి తదితరులు ఉన్నారు.



చేవెళ్లలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

చేవెళ్ల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ప్రమాదాల పట్ల ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, చేవెళ్ల ప్రాంతం అగ్నిప్రమాద రహిత ప్రదేశంగా ఉండేలా అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తోందని చేవెళ్ల ఫైర్ అధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ప్రజలకు అగ్ని ప్రమాదాల నుంచి ఎలా రక్షించుకోవాలో సిబ్బంది మరింత అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. గ్యాస్ సిలిండర్లు ఉన్న చోట, పెట్రోల్ బంకుల్లో చాలా జగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ స్సిబంది ప్రశాంత్‌కుమార్, సాయిలు, యూనస్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ కమిటీతో సమస్యను పరిష్కరిస్తాం

మోమిన్‌పేట్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): దేవాదాయ కమిటీ ఏర్పాటుతో సమస్యను పరిష్కరిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్‌రెడ్డి అన్నారు. 'ఆంధ్రజ్యోతి'లో ఆదివారం ప్రచురితమైన 'అనంతుడికి ఎసరు!' అనే కథనానికి స్పందించిన ఆయన మోమిన్‌పేట్ మండలంలోని మొరంగపల్లి శివారులో గల అనంత పద్మనాభ స్వామి దేవాలయ వివాదాస్పద భూమిని బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. మోమిన్‌పేట్, మొరంగపల్లి శివారులో గల ఆలయ భూమి వివాదం విషయం గురించి భూమికి సంబంధించిన వివరాలను గ్రామస్థులతో అడిగి తెలుసుకున్నారు. అందరి సూచనల మేరకు దేవాలయ కమిటీ ఏర్పాటుతో సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆలయ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.



ఉత్తమ గాయకుడు, సేవారత్న అవార్డు అందుకుంటున్న నానిగల్ల ప్రవీణ్‌కుమార్

సేవారత్న అవార్డు ప్రదానం

శామీర్‌పేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తూకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌కు చెందిన హ్యూమన్ రైట్స్, పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జాతీయ కార్యదర్శి నానిగల్ల ప్రవీణ్‌కుమార్ ఉత్తమ గాయకుడు, సేవారత్న అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్‌ను పర్యాటకశాఖ మాజీ చైర్మన్ ఉప్పుల శ్రీనివాస్‌గుప్తా, సంగారెడ్డి జిల్లాఅదనపు మెజిస్ట్రేట్ గొట్టిముక్కల పద్మజారాణి, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి, సుప్రీంకోర్టు అడ్వకేట్ నేరెల్ల మాలయాద్రిలు అభినందిస్తూ ఉత్తమ గాయకుడు, సేవారత్న అవార్డును అందజేశారు.



బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీటీరోడ్డు పనులకు భూమిపూజ

దుద్యాల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హస్నాబాద్ రంకుల మసీదు నుంచి దుద్యాల మండలం సమీకృత భవన సముదాయం వరకు 3.6కిలో మీటర్ల మేర రూ.4 కోట్ల 98 లక్షలతో చేపట్టే బీటీ రోడ్డు పనులను కాంగ్రెస్ కొడంగల్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ఆదివారం పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య, మల్లేశం, భీములుయాదవ్, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ఖాజ, ముజీబ్, కృష్ణ, శ్రీశైలంగౌడ్, ఖలీల్ పాష, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: కొడంగల్ నియోజకవర్గంలోని హస్నాబాద్ గ్రామలంపరంగుల మసీద్ నుంచి దుద్యాల వరకు బీటీ రోడ్డు పనులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ప్రభుత్వం బీటీ రోడ్డుకు నిధులు మంజూర్ చేయడంతో గ్రామస్థులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

జీపీ భవనం.. అందుబాటులోకి వచ్చేదెన్నడో?



బషీరాబాద్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్టిగ ఖుర్దు గ్రామంలో నూతనంగా నిర్మించిన జీపీ భవనం నిరుపయోగంగా మారింది. ఈ భవనాన్ని 2023లో ఉపాధిహామీ పథకం కింద రూ.20లక్షల నిధులతో నిర్మించారు. చిన్న, చిన్న పనులు మినహా భవనం నిర్మాణం పనులు ఎట్టకేలకు పూర్తి చేశారు. ఈ భవన నిర్మాణం పూర్తయి దాదాపు రెండేళ్లవుతున్న పట్టించుకునేవారు కరువయ్యారు ప్రస్తుతం పంచాయతీలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండటంతో ఈ భవనం వైపు ఎవరూ కూడా కన్నెత్తి చూడటం లేదు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

ఆటో స్టాండ్ కాదు.. బస్టాండే!



కీసర బస్టాండ్‌లో ఇష్టానుసారంగా ఆటోలను నిలిపిన డ్రైవర్లు

ఇష్టానుసారంగా ఆటోల నిలిపివేత.. ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

కీసర, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): దమ్మాయిగూడ మేజర్ వార్డు అయిన కీసర బస్టాండ్ ఆటోస్టాండ్‌ను తలపిస్తోంది. ప్రయాణికులు బస్సు ఎక్కాలన్నా, దిగాలన్నా నానా అవస్థలు నడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆటోలను ఇష్టానుసారంగా నిలుపుతుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వివరాల్లోకి వెళ్తే.. దమ్మాయిగూడ మేజర్ వార్డు అయిన కీసర బస్టాండ్ ప్రాంతం ఉదయం నుంచి సాయంత్రం వరకూ రద్దీగా ఉంటుంది. గత ఐదారు సంవత్సరాలతో పోల్చుకుంటే కీసరలో రద్దీ పెరిగింది, వాహనాదారులు అధిక సంఖ్యల్లో కీసర ప్రధాన రహదారి గుండా అటు యాదగిరిగుట్ట, బొమ్మలరామారం, తుర్కపల్లి, తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు, అదే విధంగా కీసర నుంచి కుషాయిగూడ, ఈసీఐఎల్, సికింద్రాబాద్ ప్రాంతాలకు ఎక్కువగా వెళ్తుంటారు. అదేవిధంగా పర్వదినాలు, శని, ఆది, సోమవారాల్లో రద్దీ మరింత తీవ్రంగా ఉంటుంది. అయితే ఈ రద్దీ కారణంగా ప్రయాణికులు బస్టాండ్‌లో కనీసం నిలబడే పరిస్థితి కూడా ఉండదు. దీనికి తోడు బస్టాండ్ ప్రాంగణంలో ఆటోవాలాలతో ప్రయాణికులకు ఇబ్బందులు

ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు నానా ఇబ్బంది పడుతున్నారు.



బస్సును ఓవర్ టేక్ చేస్తున్న వాహనదారులు

ఆసలు సమస్య ఇది

అసలు కీసర బస్టాండ్‌లో ఆటోల పార్కింగ్ వల్ల సమస్య ఇలా ఉత్పన్నమవుతోంది. కీసర బస్టాండ్‌లో ఆటోలు దాదాపు 20 నుంచి 25వరకు ఆటో ఉన్నాయి. డ్రైవర్లు తమ ఆటోలను ఇష్టానుసారంగా బస్టాండ్‌లో పార్కింగ్ చేస్తున్నారు. ఆటో డ్రైవర్లు సమన్వయం చేసుకొని సీరియల్ ప్రకారం ప్రయాణికులు ఆటోలో అధిక సంఖ్యల్లో ఎక్కిన తర్వాత కుషాయిగూడ, ఇసీఐఎల్‌కు వెళ్తుంటారు. ఇదే సమయంలో ఏదైనా ఆర్టీసీ బస్సు వస్తే ఆటోలను ఓవర్‌టేక్ చేసి రోడ్డుపై బస్సు డ్రైవర్లు అవుతుంటారు. దీంతో అటుగా వచ్చే వాహనదారులు బస్సును ఓవర్‌టేక్ చేసి ముందుకు వస్తుంటారు. దీంతో బొమ్మలారామారం వైపు వెళ్లే వాహనదారులకు ఎదురుగా వాహనాలు రావడంతో ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ముఖ్యంగా శని, ఆదివారాల్లో అధిక సంఖ్యల్లో అటు, ఇటు రాకపోకలు సాగిస్తుంటారు. సోమవారం కీసరలో జరిగే సంతతో సమస్య ఇంకా పెరుగుతుంది. ఇదే కాకుండా పర్వదినాలు, కార్తీక మాసం, శ్రావణమాసంలో భక్తులు అధిక సంఖ్యల్లో కీసరగుట్టకు రాకపోకలు సాగిస్తుంటారు. దీనికి తోడు అంబేడ్కర్ చౌరస్తా వద్ద ప్రైవేట్ కార్యక్రమాలు, విజయోత్సవ ర్యాలీలు, ధర్నాలు, జయంతి, వర్ధంతి కార్యక్రమాలు, నిర్వహించాలన్నా కీసర ప్రధాన చౌరస్తా అడ్డాగా మారడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది.

పట్టించుకోని అధికారులు

కీసర ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ పెరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు. బస్టాండ్‌లో ఇష్టానుసారంగా ఆటోలు, వాహనాలు పార్కింగ్ చేస్తున్న వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రయాణికులు ఆటోస్టాండ్ వల్లనానా ఇబ్బందులు పడుతున్నా తమకేం పట్టన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. రోజూ కాకపోయినా వారంలో శని, ఆది, సోమవారాల్లో బస్టాండ్‌లో ఆటోలు నిలపకుండా, వాహనాలు నిలపకుండా ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకుంటే ఇలాంటి దుస్థితి కీసర బస్టాండ్‌లో కనపడదు.

లింకు రోడ్లకు మహర్దశ



నీళ్లపల్లి శివారులో కొనసాగుతున్న పనులు

బషీరాబాద్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): యాలాల టూ కొడంగల్ వయా బషీరాబాద్ మండలంలోని మైల్వార్ వరకు గల లింకు రోడ్లకు మహర్దశ పట్టుకుంది. ఈ రోడ్ల అభివృద్ధికి ఎస్‌డీఎఫ్(ప్రత్యేకాభివృద్ధి నిధులు) రూ.55కోట్లు మంజూరు కావడంతో డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. తాండూరు-కొడంగల్ మధ్య నూతనంగా కొనసాగుతున్న జాతీయ రహదారి పక్కన యాలాల మండలం జుంటుపల్లి ఆలయ కమాన్ నుంచి బండమీదిపల్లి, పగిడిపల్లి, కొడంగల్ మండలం నాగరం, రుద్రారం నుంచి బషీరాబాద్ మండలం నీళ్లపల్లి మీదుగా మైల్వార్ వరకు 23.9కిలోమీటర్ల సింగిల్ రోడ్లను డబుల్ రోడ్డుగా మార్చబోతున్నారు. ఇప్పటికే ఈ రోడ్డు వెడల్పుకు ఇరువైపుల చదను పనులు హిటచీ యంత్రాలతో ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ లింకు రోడ్లను డబుల్ రోడ్డుగా మార్చడంతో మూడు మండలాల మధ్య గ్రామాల్లోని ప్రజలకు దూర భారం తగ్గడమే కాకుండా రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది. ఈ డబుల్ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల ప్రజలుసంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సీనియర్ సిటిజన్ల అనుభవాలను పంచుకోవాలి

» షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్లతో వారి అనుభవాలను పంచుకొని.. సలహాలు, సూచనలు పాటించే వారు గొప్పగా ఎదుగుతారని ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 9వ వార్డులోగల మల్లిఖార్జున కాలనీ పార్కులో కాంగ్రెస్ ఇన్‌చార్జి గోదా మాధవులు ఏర్పాటుచేసిన సిమెంట్ బెంచీలను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రతీరోజు నడక, సేద తీరడం కోసం వచ్చే సీనియర్ సిటిజన్లను దృష్టిలో పెట్టుకుని సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసిన మాధవులను ఎమ్మెల్యే అభినందించారు. నేటి యువత సైతం సీనియర్ సిటిజన్ల అనుభవాలను తెలుసుకుంటూ ముందుకు సాగితే ఆశించిన స్థాయికి ఎదుగుతారని ఎమ్మెల్యే శంకర్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబర్‌ఖాన్, కృష్ణారెడ్డి, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, కేకే కృష్ణ, కె.ప్రవీణ్, ఆకుల వీరేశం, ఎం.ప్రదీప్‌కుమార్, జి.సత్తయ్య, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు



బొంరాస్‌పేట్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడిచర్లలో పంచాయతీ వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. వీధిదీపాలకు ఆన్‌ఆఫ్ లేకపోవడంతో ప్రతీ రోజు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి. ప్రతీనెల దాదాపు రూ.10వేలకు పైగానే విద్యుత్ చార్జీలు చెల్లిస్తున్నట్లు పంచాయతీ నుంచి సమాచారం. వేయి రూపాయలు ఖర్చు చేసి ఆన్‌ఆఫ్ బోర్డు ఏర్పాటు చేయిస్తే రూ.5వేల వరకు విద్యుత్ చార్జీలు ఆదా అవుతాయి. కానీ అలాంటిదేమి పట్టించుకోకుండా పంచాయతీ సిబ్బంది విద్యుత్ చార్జీలు చెల్లిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సమ్మె పోస్టర్‌ను విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

సమ్మెను జయప్రదం చేయాలి

కొడంగల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మే 20న జరిగే దేశవ్యాప్త జాతీయ కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్, కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం కొడంగల్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం సీఐటీయూ మున్సిపల్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పకీరప్ప, ఉపాధ్యక్షుడిగా మొగులప్ప, కార్యదర్శిగా రమేశ్, సహాయ కార్యదర్శిగా మహేశ్, సుగుణమ్మ, ఉపాధ్యక్షురాలిగా వెంకటలక్ష్మి, కోశాధికారిగా విజయ్‌కుమార్, కమిటీ సభ్యులుగా వెంకటప్ప, కిష్టప్ప, మొగులయ్యను ఎన్నుకున్నారు.

తవ్వారు.. వదిలేశారు!



మేడిపల్లిలో సీసీ రోడ్డును తవ్వి వదిలేసిన అధికారులు

యాచారం, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడిపల్లి గ్రామంలో పది రోజులక్రితం తాగునీటి కోసం పైప్‌లైన్ బిగించడానికి సీసీ రోడ్డును తవ్వి వదిలేశారు. దాంతో రాత్రివేళ ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. శనివారం ఓ మహిళ రోడ్డుపైకి వెళ్లడానికి యత్నించడంతో ఆమె కాళ్లకు పగిలిన సిమెంట్ దిమ్మెలు తగిలి కిందపడి తీవ్రంగా గాయపడింది. రాత్రి వేళ బయటకు రావాలంటే ఎక్కడ కిందపడి గాయపడతామోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.

ఘనంగా ఈస్టర్ పండుగ



దేకులపల్లిలో ఈస్టర్ వేడుకల్లో క్రైస్తవ సోదరులు

మోమిన్‌పేట్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలను వివరించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మర్పల్లి: మండల కేంద్రంలోని మెథడిస్టు చర్చితో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు ఈస్టర్ పండగను ఘనంగా జరుపుకున్నారు. చర్చిల నుంచి శిలువ గుట్టలకు ఆదివారం ఉదయం పాటలు పాడుతూ భజనలు చేస్తూ తరలివెళ్లారు. అక్కడ సంఘ కాపరులు బైబిల్ వాక్యాన్ని చెబుతూ పాటలు పాడుతూ ఏసు ప్రభును స్తుతించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి సంఘం కాపరి ప్రణిత్ కుమార్, సంఘ పెద్దలు, మహిళలు, యువతీ, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.



చర్చి సంఘ కాపరి ప్రణిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న మర్పల్లి మండల సంఘ పెద్దలు

ఘనంగా మల్లన్న స్వామి కల్యాణం



చౌదరిగూడ : మల్లన్న బోనాల ఊరేగింపులో భక్తులు

చౌదరిగూడ/శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కొందుర్గు మండల కేంద్రంలో మల్లికార్జున స్వామి(మల్లన్న) బోనాలు, కల్యాణోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. బీఆర్‌ఎస్ యువ నాయకులు మురళీయాదవ్, కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్‌లు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు మహిళలు బోనాలతో ఆలయానికి తరలివెళ్లారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో బోనాలు ఊరేగింపు సాగింది. బీజేపీ సీనియర్ నాయకులు బోయ శంకర్, వీరయ్య, టి.ప్రేమ్‌కుమార్, శేఖర్, వెంకటేష్, జగన్, రామకృష్ణ, వేణుగోపాల్, శ్రీనివాస్, శ్రీకాంత్, బాల్‌రాజ్ మహిళలు పాల్గొన్నారు.

శంషాబాద్ మండలం పెద్దతూప్రలో మల్లన్న స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మశ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ, మండల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు ఆమె పేర్కొంది. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి గౌస్‌పాషా, గ్రామ కమిటీ అధ్యక్షుడు విద్యచరణ్, అశోక్, బిక్యానాయక్, టి. దాసు, జయరాం, రాములు, కుమార్, రవి, గోవింద్ పాల్గొన్నారు.

కనుల పండువగా మైసమ్మ బోనాలు

నందిగామ : మండల పరిధిలోని చేగూర్‌లో ఆదివారం మైసమ్మ బోనాలు కనుల పండువగా నిర్వహించారు. మహిళలు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలువురు యువకులు తొట్టెలతో ఊరేగింపు నిర్వహించారు. మాజీ ఎంపీపీలు శివశంకర్‌గౌడ్, ప్రియాంక, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచ్ పాండయ్య నాయకులు జంగ నర్సింలు, శ్రీశైలం, రాజశేఖర్, శివ, మల్‌రెడ్డి, బుచ్చయ్య, సాములయ్య, మల్లేష్, కావలి కృష్ణ, కొమ్ము క్రిష్ణ, కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయంలో పూజలు

ఆమనగల్లు : గిరిజనుల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ అని డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త, మాజీ ఎంపీటీసీ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు లచ్చిరామ్‌నాయక్ అన్నారు. ఆదివారం రాంజీ నాయక్ తండాలో ఉన్న సేవాఘాట్‌ను సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యుడు బాచిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు వీరయ్య, మాజీ ఎంపీటీసీలు గోపాల్, చంద్రమౌళి, బీఆర్‌ఎస్ రావిచెడ్ సమన్వయ సమితి అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శంషాబాద్ రూరల్: మల్లన్న స్వామి కల్యాణోత్సవంలో మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ తదితరులు

నాగుల ఎల్లమ్మ జాతరకు ఏర్పాట్లు

» 23 నుంచి 25 వరకు

అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన



వికారాబాద్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నాగుల ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఈనెల 23 నుంచి 25 వరకు కొనసాగుతాయని గ్రామపెద్దలు తెలిపారు. గ్రామచెరువు సమీపంలో గుట్టపై పచ్చని చెట్ల మధ్య ఊరడమ్మ, ఈదమ్మ, ఎల్లమ్మ ఆలయాలు నూతనంగా నిర్మించినట్లు తెలిపారు. 23న గోపజ, ధ్వజారోహణ, మంటప ప్రవేశం, అఖండ దీపారాధన, పుణ్యావాచనం, గౌరీపూజ, నాంది శ్రాద్ధం, భూశుద్ధి, రుత్విక్ వర్ణం, జలాధివాసం, బ్రహ్మాది మండలి, ఆవాహనం, యోగిని దేవత ఆవాహనం, అగ్ని ప్రతిష్ఠ, ధాన్యదివాసం, పుష్పాదివాసం, గణపతి నవగ్రహ దేవి హోమం, సామూహిక హోమాలు ఉంటాయన్నారు. 24న యంత్ర ప్రతిష్ఠ ప్రార్థన, ఆవాహిత దేవతా షొడోపాచార పూజ, గర్త సంస్కారం, దాతు సంస్కారం, నేత్రోన్మిలనం, బలిప్రధానం, పూర్ణాహుతి, మహా మంగళ హారతి, చతుర్వేద సేవ, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వితరణ కుంభ ఉద్వాసన సంప్రోక్షణం, మహా దాశీర్వచనం ఉంటుందని, 25న నాగుల ఎల్లమ్మ జాతర మహోత్సవం ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొనాలని గ్రామ పెద్దలు కోరారు.

రైతన్నకు తీరని నష్టం

- నిండా ముంచిన అకాల వర్షాలు
- వంద ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
- పొలాలను పరిశీలించిన అధికారులు
- ప్రభుత్వ పరిహారంపై అన్నదాతల ఆశలు



తాండూరు రూరల్: ఎల్మకన్నె గ్రామ శివారులోని పంట పొలాలను పరిశీలిస్తున్న ఎంఈవో శివకుమార్

తాండూరురూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన అకాల వర్షాలు రైతన్నలకు తీరని నష్టాన్ని మిగిల్చింది. తాండూరు మండలంలోని బెల్కటూర్, ఎల్మకన్నె తదితర గ్రామాల్లో కురిసిన వర్షానికి వరి ధాన్యం రాలిపోయింది. దీంతో వ్యవసాయ విస్తీర్ణాధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. మండలంలోని బెల్కటూర్, ఎల్మకన్నె గ్రామాల్లో ఆదివారం వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్ పర్యటించి సమగ్ర వివరాలు సేకరించారు. బెల్కటూర్‌లో 40ఎకరాలు, ఎల్మకన్నె గ్రామంలో 60ఎకరాల పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించగా, 100 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు వాపోయారు. ప్రధానంగా జనవరి నెలలో ముందస్తుగా నాటు వేసిన వరి పొలాల్లో పంట చేతికి రాగా, అకాల వడగండ్ల వానకు వడ్లు రాలిపోయినట్లు రైతులు గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితర రైతులు ఏఈవో శ్రీనివాస్‌కు వివరించారు. అయితే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు పంట నష్టపోయిన సమాచారాన్ని అందజేస్తామని ఏఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు.

పెద్దేముల్: మండలంలో అకాల వర్షాలతో పాటు వడగండ్ల వాన కురిసి వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ప్రభుత్వం ఆదుకుంటుందేమోననే ఆశతో శనివారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని రైతులు కలిశారు. జరిగిన పంటనష్టం వివరించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి వ్యవసాయశాఖమంత్రికి, జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అందుకు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపించారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటనష్టాన్ని అంచనా వేశారు. అయితే వ్యవసాయశాఖ అధికారులకు ఉన్నతాధికారులు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం సర్వేచేస్తే సుమారు 160ఎకరాల వరకు వరిపంటలు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు. పంటనష్టం ఇంకా ఎక్కువగానే ఉంటుందని పలువురు అంచనా వేస్తున్నారు. 33శాతంకు పైగా పంటకు నష్టం వాటిల్లితే ఆరైతుకు పంటనష్టం జరిగినట్లుగా అధికారులు గుర్తిస్తున్నట్లు తెలిసిందే. 25శాతం నష్టపోయిన రైతులకూ పరిహారం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. మండల వ్యవసాయాధికారి పవన్ ప్రీతమ్ మాట్లాడుతూ.. నష్టపోయిన పంటలను పరిశీలించి నామ్స్ ప్రకారంగా పంటనష్టాన్ని అంచనా వేస్తున్నామన్నారు. మండలంలో సుమారు 160 ఎకరాల వరకు నష్టం వాటిల్లినట్లు గుర్తించామని తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు.



పెద్దేముల్: దెబ్బతిన్న వరిపంటను పరిశీలిస్తున్న అధికారులు

గాలివానకు నేలకొరిగిన జొన్నపంట

ధారూరు: మండలంలోని గడ్డమీది గంగారం గ్రామంలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సానికి జొన్న పంట నేలకు ఒరిగి దెబ్బతింది. బలమైన ఈదురుగాలులతో కురిసిన భారీవర్షానికి జొన్న పంట నేలవాలి ఈనిన జొన్నపంట పాడయింది. గ్రామ పరిధిలోని 10 మంది రైతులకు చెందిన జొన్నపంట దాదాపు 15ఎకరాల్లో నష్టం జరిగింది. జొన్నదంట్లు నడిమికి విరిగి అడ్డంపడి కంకులు నేలమీద పడి పంట చేతికి రాకుండా పోయిందని రైతులు వాపోయారు. గాలివానతో దెబ్బతిన్న జొన్న పంట పొలాలను అధికారులు పరిశీలించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గడ్డమీది గంగారం మాజీ సర్పంచ్ పి.అమర్‌నాథ్ కోరారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో లారీడ్రైవర్ మృతి



మృతి చెందిన ఆశాల బేతయ్య

మూడుచింతలపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో లారీడ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆర్‌సీపురం గ్రామానికి చెందిన ఆశాల బేతయ్య(44) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. లారీలో ఇసుక లోడ్ తీసుకుని కాళేశ్వరం నుంచి హైదరాబాద్ వైపు వస్తుండగా మార్గమధ్యలో శామీర్‌పేట్ సమీపంలో రాజీవ్ రహదారిపై ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌బంక్ ఎదురుగా అతివేగంతో, అజాగ్రత్తతో రోడ్డు పక్కన ఉన్న చెట్లను ఢీకొట్టి దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో తలకు, చేతులకు తీవ్ర రక్తగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేపు 'భూ భారతి' చట్టంపై అవగాహన

శామీర్‌పేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తూంకుంటలోని మొఘుళ్ల వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 20న మంగళవారం ఉదయం 9గంటలకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ గౌతం విచ్చేసి రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు మండలంలోని రైతులు, రైతు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

కీసర రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు 17వ వార్డులో కమిటీ సభ్యులు ఆదివారం దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది మహేష్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ లీకేజీ



గొల్ల వీధిలో పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు

దుద్యాల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో తాగునీరు రోడ్డుపై వృథాగా పోతోంది. మండల కేంద్రంలోని రెండవ వార్డులోని గొల్ల వీధిలో రోడ్డు పక్కన పైపులైన్ పగిలి నీరు వృథాగా అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళా సంఘం నూతన కమిటీ



హంసన్‌పల్లిలో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

దుద్యాల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హంసన్‌పల్లి గ్రామ మహిళా సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మొగులమ్మ, కార్యదర్శిగా అమృతమ్మ, కోశాధికారిగా కమలమ్మ ఉపాధ్యక్షురాలిగా నసీమా బేగం, సహాయ కార్యదర్శిగా లక్ష్మీతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీ రాంచంద్రయ్య, వీవోఏ రాములు, మాజీ అధ్యక్షురాలు రజియా బేగం పాల్గొన్నారు.

నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దోమ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏవో ప్రభాకర్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శివారెడ్డిపల్లి, ఖమ్మంనాచారం, మోత్కూర్, కొండయపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

రైతన్నకు 'విశిష్ట' గుర్తింపు!

(ఐదో పేజీ తరువాయి)

తీసుకోనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం ఏ విధంగా నమోదు చేసుకోవాలనేది మాస్టర్ ట్రైనీల ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాలో ఏడీఏలు, అన్ని మండలాల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ ఇచ్చారు. రైతులకు ఫార్మర్ ఐడీ కేటాయించే ప్రక్రియ కూడా జిల్లాలో ప్రారంభించారు.



శిక్షణా తరగతులకు హాజరైన వ్యవసాయాధికారులు (ఫైల్)

అనుసంధానం ఎలా చేస్తారంటే..

రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ కోడ్) పొందడానికి ఆధార్ కార్డుతో పాటు ఆధార్‌కు అనుసంధానం చేసిన మొబైల్ నంబర్, భూ యాజమాన్య పాస్ పుస్తకం అవసరమవుతుంది. వీటి ఆధారంగానే విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి వాటికి ఈ గుర్తింపు సంఖ్యలకు ప్రామాణికంగా తీసుకోకున్నా.. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పీఎం కిసాన్ వంటి రైతు సంక్షేమ కార్యక్రమాలకు మాత్రం ఈ సంఖ్య అవసరమవుతుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ గుర్తింపు సంఖ్యలు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వ్యవసాయ సంబంధిత పథకాలకు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు సమాచారం. యంత్రీకరణకు కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు చెబుతున్నారు.

భూములకు ప్రత్యేక గుర్తింపు..

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించడం భూమికి ప్రత్యేక గుర్తింపు నివ్వడమేనని అధికారులు చెబుతున్నారు. భూ యజమాని, పంటల సాగు విస్తీర్ణం, మొదలైన వివరాలను సులభంగా గుర్తించేందుకు ఉపయోగపడనుంది. భూమి ఉపయోగాన్ని నిర్ధారించడమే కాకుండా ఆక్రమణలు, అక్రమ కట్టడాలను నివారించడానికి సైతం దోహదపడనుంది. విశిష్ట గుర్తింపు సంఖ్యల వల్ల భూములను బ్యాంకింగ్, బీమా వ్యవస్థలతో సులభంగా అనుసంధానం చేయడానికి వీలుకానుంది. భూ యజమానికి, హక్కులను తేలికగా గుర్తించడమే కాకుండా భూ వివాదాలను నిరోధించి పారదర్శకత పెంపొందించేందుకు ఆస్కారం ఏర్పడనుంది. భూ వివరాలను డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయడం సులభతరం కానుంది.

ప్రతీ క్లస్టర్ పరిధిలో నమోదు



జిల్లాలోని ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో ఏఈవోలు ఈ-ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ప్రక్రియ చేపట్టనున్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్, ఆధార్‌కు అనుసంధానం చేసిన మొబైల్ నంబర్ సంబంధిత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేస్తే ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. రైతుల మొబైల్ ఫోన్‌కు వచ్చే ఓటీపీని చెబితే 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య జనరేట్ అవుతుంది. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- మోహన్‌రెడ్డి,
జిల్లా వ్యవసాయాధికారి, వికారాబాద్

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

(ఐదో పేజీ తరువాయి)

నాథుడు కరువయ్యాడు. గత ప్రభుత్వ హయాంలోనే జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. దీనికోసం రూ.7.20 కోట్ల నిధులు మంజూరు చేశారు. 2021లోనే రైతు బజార్ సమీపంలో మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అయితే కొంత కాలానికే ఆ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ చేతివాటంతో ప్రదర్శించడంతో నిర్మించిన బేస్‌మెంట్ కుంగిపోయి, కూలిపోయి కనిపిస్తోంది.



వర్షం పడే సమయంలో మార్కెట్‌లో రైతుల ఇక్కట్లు (ఫైల్)

రెండెకరాల్లో నిర్మాణానికి చర్యలు

రైతు బజార్ సమీపంలో సర్వేనంబర్ 105లో రెండెకరాల స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించారు. ఇక్కడే కూరగాయ రైతులతో పాటు మాంసం అమ్ముకునేందుకు వేర్వేరుగా సముదాయాలు నిర్మించి రైతులకు, వ్యాపారులకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.7.20 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 4.50 కోట్లు, రూ.2.70కోట్లు స్థానిక మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుంచి కేటాయించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్టర్ పిల్లర్లు వేసి బేస్‌మెంట్ వరకు చేపట్టిన పనులు కూడా నాసిరకంగానే ఉన్నాయి. ఆ తర్వాత నిధుల కొరత కారణమా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? కమిషన్ల గొడవనో తెలియదు గానీ ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అయినా ఈ మార్కెట్ నిర్మాణ పనుల గురించి ఇప్పటివరు అధికారులు, పాలకులు ఎవరూ పరిశీలించకపోవడం గమనార్హం.

మార్కెట్ భవనానికి మరమ్మతులు

ఇదిలా ఉంటే వికారాబాద్ మార్కెట్ కాంప్లెక్స్ సుందరంగా ముస్తాబవుతోంది. ఎప్పుడో 40 సంవత్సరాల కిందట నిర్మించిన ఈ భవనాన్ని పూర్తిగా మరమ్మతులు చేస్తున్నారు. జనవరిలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా రూ.70 లక్షలతో మార్కెట్ కమిటీ బిల్డింగ్ మరమ్మతులు చేపట్టారు. అయితే మార్కెట్లో కింది స్థాయి సిబ్బంది కొందరు తమ వద్ద రోజుకింత అన్నట్లుగా వసూలు చేస్తున్నారే తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

డబ్బులు ఎవరూ వసూలు చేయడం లేదు

మార్కెట్ యార్డు భవనంలో రూ.70 లక్షలతో మరమ్మతులు చేస్తున్నాం. మార్కెట్ నిధులతోనే ఈ పనులు చేపడుతున్నాం. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి పనులను మున్సిపల్, పబ్లిక్ హెల్త్ శాఖలు పర్యవేక్షిస్తాయి. రైతుల వద్ద డబ్బులు ఎవరూ తీసుకోవడం లేదు. మా దృష్టికి తీసుకువస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం.

- ఎండీ ఫసియొద్దీన్, మార్కెట్ కమిటీ కార్యదర్శి

సకాలంలో నిధులు రాకనే..

గత ప్రభుత్వం హయాంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించాం. కానీ కోటి రూపాయల వరకు పనులు చేసిన కాంట్రాక్టర్ నిధులు సకాలంలో రావడం లేదని పనులను మధ్యలోనే వదిలి వెళ్లిపోయారు. తర్వాత కూడా నిధులు రాకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయాయి.

- జాకీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్, వికారాబాద్

వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



జనగాంలో వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

పెద్దేముల్, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని జనగాం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ముదిరాజ్, నవనీతల వివాహం ఆదివారం గ్రామంలోని పాండురంగ దేవాలయంలో జరిగింది. ఈవివాహానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పాండురంగ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, ఏఎంసీ చైర్మన్ బాలరెడ్డి, వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, లొంకనర్సింహులు, ఉప్పరి మల్లేశం, కోహిర్ రవిశంకర్, యాలటి శ్రీనివాస్ ఉన్నారు.

నిత్యపారాయణ శ్లోకాల పఠనం



బాలగోకులంలో విద్యార్థులు

తాండూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణం ప్రభుత్వ నం-1 ఉన్నత పాఠశాల పక్కన ఉన్న శ్రీరామలింగేశ్వర ఆలయ ఆవరణలో ఆదివారం బాలగోకులం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల గోకులంలో విద్యార్థులు నిత్యపారాయణ శ్లోకాలను పఠించారు. విద్యార్థులు విద్యతో పాటు సాహితి, సంస్కృతిలను నేర్చుకోవాలని, గురువులను గౌరవించాలని సూచించారు.

నేడు మత్స్యకారుల సమావేశం

తాండూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా మత్స్యకారుల టీఎంకేఎంకేఎస్ కార్యకర్తల సమావేశం సోమవారం(నేడు) ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసినట్లునిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొరెంకల నర్సింహా హాజరవుతారని అన్నారు. సంతకాల సేకరణ, వినతిపత్రాలు, కరపత్రాల పంపిణీ ప్రచార ఆందోళన కార్యక్రమాలకు సంబంధించి చర్చిస్తారని అన్నారు. మే 15న డిమాండ్స్ డేను నిర్వహిస్తారని తెలిపారు.

అ'పూర్వ' సమ్మేళనం.. వెల్లివిరిసిన ఆనందం



కులకచర్ల: పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బంట్వారం: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కులకచర్ల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 1984-85 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 40 సంవత్సరాల తర్వాత మరుమారు కలుసుకున్నారు. అప్పట్లో బోధించిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించారు.

బంట్వారం: 25 సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులంతా ఒకేచోట చేరారు. 1999, 2000, సంవత్సరం బ్యాచ్ బంట్వారం ప్రభుత్వ పాఠశాల పదో తరగతి పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు ఆదివారం కలుసుకున్నారు. ఉపాధ్యాయులు రమాపతి, శ్రీనివాస్, గోపాల్, సత్యనారాయణ, బాలయ్య లను శాలువా కప్పిపూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు వెంకట్, అంజిలయ్య, సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహరెడ్డి, బసంత్‌రెడ్డి, యాదయ్య, రామకృష్ణరెడ్డి మిత్ర బృందం, పూర్వ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నెలరోజుల కిందట గుండెపోటుతో మృతిచెందిన తోటి మిత్రుడు రవీందర్ కుటుంబానికి రూ.55వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

దుద్యాల: మండలంలోని హకీంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 56 మంది 17 సంవత్సరాల తర్వాత ఒకే వేదిక దగ్గర కలుసుకున్నారు. యోగాక్షేమాలు అడిగి తెలుసుకొని సహపంక్తి భోజనాలు చేస్తూ ఆనందంగా గడిపారు. అప్పట్లో విద్యాబుద్దులు నేర్పించిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. అదే విధంగా దుద్యాల, హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్య ప్రభు, రాజవర్ధన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, దత్తురావు, విజయ్‌కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

యాలాల: మండలంలోని పగిడియాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 2004-2005 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థు లు తమ గురువులను పిలిపించి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పట్లో విద్యాబోధన చేసిన గురువులను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రస్తుతం బషీరాబాద్ ఎంఈవోగా ఉన్న డి.రాములు, నర్సిరెడ్డి, గోపాల్, మొగులయ్య, జైపాల్‌రెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారం జిల్లా పరిషత్ పాఠశాలలో 2004-2005 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, అమర్‌నాథ్, భారతి, హసనుద్దీన్, నర్సింహా, రాజు, మహావీర్‌సింగ్ పాల్గొన్నారు.



యాలాల: పగిడియాలలో ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



దుద్యాల: హకీంపేట్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



కొడంగల్: చంద్రబాబు జన్మదిన వేడుకల్లో టీడీపీ నాయకులు

కొడంగల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆదివారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు తలారి శేఖర్, డీకే.రాములు, సామల వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో హైటెక్ సిటీ, సైబరాబాద్ నగరం చంద్రబాబు ఘనతే అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమాలను కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి అంజిలయ్య, ఆవుల అమృతరెడ్డి, బస్వరాజ్, మల్లేశ్, సంపల్లి వెంకటయ్య, మద్దూర్ రవి సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

పరిగి: టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం పరిగిలో జరుపుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ పి.చంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ ఉస్మాన్, నాయకులు చిన్నయ్య, నర్సిరెడ్డి, బాలరాజు, సాయిరాకేష్, దోమ మండల నాయకులు మధుసూధన్‌రెడ్డి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



పరిగి: చంద్రబాబు జన్మదిన వేడుకల్లో నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కవాడి మాదవరెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అవుశాపూర్‌లో ఎస్టీ మహిళ నానావత్ వనజ ఇంట్లో ఆదివారం సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడబోయిన జంగయ్యముదిరాజ్, కందకట్ల సందీప్‌రెడ్డి, డొంకెని శంకర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, బాలకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అవుశాపూర్‌లో ఎస్టీ మహిళ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు